# కావేరి రంగ రంగ

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

కావేరి రంగ రంగా

నా అన్న కస్తూరి రంగ రంగా

దేవేరి అయిన నీతో

నా మనవి తెలుప రక్షింప రావే

సగము పోయిన ప్రాణమూ

నా తండ్రి తగని దారుణ భారమూ

అడుగిడగనే భారమూ

నా తండ్రి యీ పాటి కయిన రావే (కావేరి)

వైకుంఠ నగరి విడచీ

లోకాల నెల్ల కడచీ

నా కంటి నీరు తుడచీ

చల్లగ సాకగా యిటు వస్తివే (కావేరి)

యే లాటి కరుణ నీదీ

నా అన్న నా బోటి దీన యేదీ

నీ సాటి దైవమేదీ

నా తండ్రి యీ పాటికయిన రావే

కావేరి రంగ రంగా

నా అన్న కస్తూరి రంగ రంగా

దేవేరి అయిన నీతో

నా మనవి తెలుప రక్షింప రావే